# 3

# అధికారము యొక్క దైవికమైన హక్కు

ఒక్క నిమిషము మిమ్మును మీరు ఆదాము లేదా హవ్వగను ఊహించు కొనండి. మీరు చూచిన ప్రతి చోట మీకు సౌదర్యము కనబడును. జీవితము సులభమగును; మీ ప్రతీ అవసరత సమకూర్చబడును. మీ ప్రతీ అవసరత తీర్చబడును. మీరు దేవుని గూర్చి తెలిసినవారు మాత్రమేకారు కాని దేవునితో సహవాసమును, సన్నిహితమైన మరియు విశ్వాస పాత్రమైన స్నేహమును కూడా ఆస్వాదింతురు. మీకు తెలుసునా, ఆ సంబంధములో భాగముగా, ఆయన సృష్టికర్త మరియు మీరు ఆయన సృష్టిలో ఉన్నతమైనవారై యున్నారు. మిమ్మును సృష్టించిన తరువాత ఆయన ఏమైతే సృష్టించెనో దానినంతటిని "చాలా మంచిది" అని ఆయన ప్రకటించెను (ఆదికాండము 1:31). సృష్టికర్తగా, ఆయన మీ కొరకు సృష్టించిన పరదైసును మీరు ఆస్వాదించునట్లు ఆయన కొన్ని కట్టుబాట్లను ఏర్పాటు చేసెను. వాస్తవముగా, యివి చాలా తేలికగా సమకూడగలిగినవై యున్నవి. మీరు సృష్టిలో, ఆ పరదైసులో జీవించుటలో మరియు దాని యొక్క ఫలములను సమస్త ఫలములను, ఎట్టి పరిస్థితులలోను మీరు తినకూడని ఫలము తప్ప ఆస్వాదించుటలో మీకు కలిగిన ప్రత్యేకమైన పాత్రను మీరు అభినందించవలసి యున్నది, ఏది సులువైనది?

తరువాత పూర్తి, భిన్నమైన దృశ్యమును ఊహించుము. నోవహు దినముల యొక్క గొప్ప జల ప్రళయము దీని ద్వారా దేవుడు నోవహును అతని కుటుంబమును రక్షించి ప్రపంచమంతటిని నాశనము చేసెను, వచ్చిన తరువాత ఉండిన ప్రజల మధ్య మిమ్ములను మీరు చిత్రీకరించుకొనుము. మానవుల యొక్క చెడుతనము ఆయన సహించలేనంత తీవ్రమైనదై పోయెను. అక్షరార్ధముగా మరియు నైతికముగాను, జలప్రళయముము ప్రపంచమును శుద్ధిచేసెను, నోవహూ తప్ప మిగిలినవారందరు దేవుని మాట వినలేదు (2 పేతురు 2:5 చూడు). అప్పుడు దేవుడు తిరుగుబాటును సహించ లేదని మీరు ఎరుగుదురు. ఏమైనప్పటికి, నోవహు దృష్టాంతముగా దేవుడు మానవులతో సంబంధమును కొనసాగించుటకు యింకను ఆశించుచున్నాడని మీకు బోధించెను. నోవహు నీతిమంతుడు, కాని పాపరహితుడు కాదు. అయినప్పటికి, ఆయనద్వారా, దేవుడు మానవాళికి రెండు అవకాశములను యిచ్చెను. శుద్ధిచేయబడిన భూమి అనగా ఒక క్రొత్త ప్రారంభము, అంతకు ముందు జీవించినవారు చేసిన తప్పులునుండి పాఠము నేర్చుకొను ఒక అవకాశము.

ఈ రెండు దృష్టాంతములు ఆదికాండమునందలి మొదటి పదకొండు అధ్యాయములనుండి పేర్కొనబడెను. ఈ రెండును ఒకే రీతిగా ముగిసెను. మహిమగల ప్రారంభముతో దీవించబడెను. ప్రజలు దేవుని మార్గమును వెంబడించుటకు ఎంచుకొనలేదు గాని దానికి బదులుగా తమ సొంత మార్గమును ఎంచుకొనిరి. ఆదాము మరియు హవ్వ నిషేధించబడిన పండును తినుటకు ఎంచుకొనిరి. మరియు వారి మరణము విషయంలో దేవుడు న్యాయవంతుడుగా అగపడును (ఆదికాండము 3:1-24). జల ప్రళయము తరువాత మొదలు పెట్టే అవకాశము కనుక ఇస్తే, ప్రజలు దేవుని యొక్క నామమును ఘనపరచుట

కంటె తమను తాము మహిమ పరచుకొనుటను వెదకుటకు చిటికిలో కావించిరి. మానవులు దేవుని యొక్క అధికారమునకు లోబడుట నిర్ణయించుకోలేదు. కాని పరలోకమునకు ఒక గోపురమును కట్టుటకు నిర్ణయించిరి (ఆదికాండము 11:1-9).

అవిధేయత అను ప్రాథమికమైన దృష్టాంతము పాతనిబంధన యందంతటను కొనసాగును. దేవుడు అబ్రామును ఎంపిక చేసుకొనెను. అతని ద్వారా వారసుని, భూమిని మరియు స్వాస్థ్యమును ఆయన వాగ్దానముచేసెను. అబ్రాము తరువాత అబ్రాహాముగా తెలియును. ఈయన దేవునియందు విశ్వాసముంచుటను నేర్చుకొనెను. ఇరువది ఐదు సంవత్సరములు అతడు ఒక వారసుని కొరకు ఎదురు చూచెను. అబ్రాహాము దేవునియందు పూర్తిగా విశ్వాసముంచుటకు బదులుగా స్వంత ప్రణాళికలు వేసుకొనుటకు ఆతురత కనుపరచెను.

ఇస్సాకు మరియు యాకోబు ద్వారా, అబ్రాహాము కొడుకు మరియు మనుమడుల ద్వారా దేవుని యొక్క వాగ్దనము కొనసాగించబడెను. అదే విధమైన స్వభావమును కనుపరచిరి. అయినప్పటికి దేవుడు వారిని విడచిపెట్టలేదు. అయినప్పటికి ప్రభువు వారియొక్క సంతానము ద్వారా పనిచేసెను. ఉదాహరణకు యాకోబు యొక్క పదిమంది కుమారులు తమ సహోదరుని బానిసత్వమునకు అమ్మివేసిరి. మరియు తరువాత తమ తండ్రికి అతడు చంపబడెనని చెప్పిరి. దేవుడు వారియొక్క చెడ్డ క్రియను తమకు రక్షణ తీసుకొనివచ్చుటకు మరియు ఒక జనాంగముగా ఎదుగునట్లు జేసెను. యాకోబు కుమారుల యొక్క సంతానము ఐగుప్తునందు బానిసలుగ తమ్మును తాము కనుగొనినప్పుడు, వారిని విడిపించుటకు దేవుడు జోక్యం కలుగజేసుకొనెను. ఫరో మరియు అతని సహచరులు సృష్టికర్తయైన ప్రభువును తిరస్కరించిన దానికి తగిన ప్రతిఫలమును చవిచూచిరి. అయితే, విడుదల నొందినవారు తాము పొందిన వాటినిబట్టి దేవుని ఘనపరచలేదు. వారు దేవునియందు విశ్వాసముంచనూ లేదు. వారు సణుగుటలోను, వ్యాకులతతో మునిగియుండిరి గనుక వారు వాగ్దాన భూమిలోనికి అనుమతించబడలేదు. అయితే వారి పిల్లలు ఆ వాగ్దానమును అనుభవించిరి.

ఆదినుండి కూడ ఈ చక్రము (cycle) కొనసాగెను. సృష్టి మరియు దీవెనలు తిరుగుబాటు మరియు తీర్పును వెంబడించెను. అప్పుడు మరింత తిరుగుబాటుచే తిరిగి నూతన పరచబడుటకు వచ్చెను. ప్రతి కాలము మరియు ప్రతి స్థలమునందున్న ప్రజలు తమ యొక్క స్వాతంత్రయమును దుర్వినియోగ పరచిరి. మరియు స్వంతముగా జీవించుటకు ప్రయత్నించిరి. వారిపై దేవుని యొక్క హక్కును తిరస్కరించిరి.

## దేవుని అధికార హక్కుని గురించి పాత నిబంధనలో

బైబిలు నందు పునరావృతమైన తిరుగుబాటు మరియు తీర్పు చక్రము (cycle) యొక్క వెలుగులో దేవుడు అధికారమును వినియోగించు తన హక్కునకు తరచుగా మళ్ళుటను లేఖనములయందు కనుగొనుటలో మనము ఆశ్చర్య పోనవసరము లేదు. కీర్తనలు 24:1, 2 యీలాగు చెప్పుచున్నది, "భూమియు దాని సంపూర్ణతయు లోకమును దాని నివాసులును యెహోవావే. ఆయన సముద్రముల మీద దాని పునాది వేసెను. ప్రవాహ జలములమీద దాని స్థిరపరచెను." యెషయా 40:21-24 ఈ ఆలోచనను మరింతగా వివరించుచున్నది:

> మీకు తెలియదా? మీరు వినలేదా? మొదటినుండి ఎవరును మీతో చెప్పలేదా? భూమిని స్థాపించుటనుబట్టి మీరు దాని గ్రహింపలేదా? ఆయన భూమండలము మీద

> ఆసీనుడైయున్నాడు దాని నివాసులు మిడతలవలె కనబడుచున్నారు. ఒకడు తెరను విప్పినట్లు ఆయన ఆకశవైశాల్యమును వ్యాపింపజేసెను. ఒకడు గుడారము వేసినట్లు ఆయన దానిని నివాస స్థలముగా ఏర్పరచెను. రాజులను ఆయన లేకుండ చేయును. భూమియొక్క న్యాయాధిపతులను మాయా స్వరూపులుగా చేయును. వారు నాటబడగానే విత్తబడగానే వారి మొదలు భూమిలో వేరు తన్నక మునుపే ఆయన వారిమీద ఊదగా వారు వాడిపోవుదురు. సుడిగాలి పొట్టును ఎగరగొట్టునట్లు ఆయన వారిని ఎగరగొట్టును.

దేవుడు ప్రజలకిచ్చిన ఆజ్ఞలకు ఆధారముగా అధికారమును వినియోగించుటకైన ఆయన హక్కుతో తన ప్రజలను జ్ఞాపకము చేసుకొనెనని పాత నిబంధన కూడా చెప్పుచున్నది. దేవుడు ఇశ్రాయేలీయులకు పది ఆజ్ఞలను యిచ్చినప్పుడు, ఆయన అధికారియని మరియు అందుచేత తన చట్టమును ఏర్పాటుచేయు హక్కును కలిగియుండెనను ఆధారముతో ఆయన యొక్క ఉద్దేశములను ఆయన రూపొందించెను. గమనించుము, ఉదాహరణకు ప్రజలు సీనాయి వద్దకు వచ్చినప్పుడు యేమి చెప్పబడిరి మరియు దేవుని ధర్మశాస్త్రమును స్వీకరించుటకు ఎటువంటి సిద్ధపాటును వారునొందిరి:

> వారు రెఫీదీమునుండి బయలుదేరి సీనాయి అరణ్యమునకు వచ్చి ఆ అరణ్యమందు దిగిరి. అక్కడ ఆ పర్వతము ఎదుట ఇశ్రాయేలీయులు విడసిరి. మోషే దేవునియొద్దకు ఎక్కి పోవగా యెహోవా ఆ పర్వతమునండి అతని పిలిచి – నీవు యాకోబు కుటుంబికులతో ముచ్చటించి ఇశ్రాయేలీయులకు తెలుపవలసినదేమనగా – నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో, మిమ్మును గద్ద రెక్కలమీద మోసి నా యొద్దకు మిమ్మునెట్లు చేర్చుకొంటినో మీరు చూసితిరి. కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధననుసరించి నడచినయెడల మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదరు. సమస్త భూమియు నీదే గదా. మీరు నాకు యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము; నీవు ఇశ్రాయేలీయులతో పలుకవలసిన మాటలు ఇవే అని చెప్పగా (నిర్గమకాండము 19:2–6).

పది ఆజ్ఞలు ఇవ్వబడుటకు కొద్దిగా, ముందు, దేవుడు వాటిని ఇచ్చుటకు గల తన అధికారమును మోషేకు క్లుప్తముగా మరొకసారి తెలియజేసెను. “నీ దేవుడైన యెహోవాను నేనే; నేనే దాసుల గృహమైన ఐగుప్తు దేశములోనుండి నిన్ను వెలుపలికి రప్పించితిని” (నిర్గమకాండము 20:2). ఆయన తన ఆజ్ఞలను పేర్కొనిన తరువాత దేవుడు తన అధికారము మరల చూపించెను:

> ప్రజలందరు ఆ ఉరుములు ఆ మెరుపులు ఆ బూర ధ్వనియు ఆ పర్వత ధూపమును చూచి, భయపడి తొలగి దూరముగా నిలిచి మోషేతో ఇట్లనిరి – నీవు మాతో మాటలాడుము మేము విందుము; దేవుడు మీతో మాటలాడిన యెడల మేము చనిపోవుదుము. అందుకు మోషే – భయపడకుడి; మిమ్ము పరీక్షించుటకును, మీరు పాపము చేయకుండునట్లు ఆయన భయము మీకు కలుగుటకును, దేవుడు వేంచేసెనని ప్రజలతో చెప్పెను (నిర్గమకాండము 20:18–20).

పాత నిబంధన గుండ ముందుకు మనము వెళ్ళుచుండగా, దేవుడు తన అధికారమునకుగల హక్కును ప్రజలు అర్థము చేసుకొనుటకు ప్రయత్నించెనని మనము చూడగలము. అయన అధికారమును ప్రశ్నించిన వాటిని తీవ్రముగా ఆయన తీసుకొనెను.

ఆయన పేర్కొన్న ఆజ్ఞలకు ప్రజలు లోబడినప్పుడు మరియు వారు ఆయన పేర్కొన్న దానిని దాటి వెలుపలికి వెళ్ళినప్పుడుకూడ ఆయన తన ఉగ్రతను కనుపరచెను. లేవీయకాండము 10:1, 2లో నాదాబు మరియు అబీహులు - ఆ సమయమునందు ఇశ్రాయేలునందుగల ఐదుగురు యాజకులలో వీరు యిద్దరు - తమ అర్పణలకు అంగీకరించని అగ్నిని వినియోగించిరి. గనుక వారు మరణముచె మొత్తబడిరి. 1 సమూయేలు 13:7-14-నందు, రాజైన సౌలు యుద్ధమునకు వెళ్ళుటకు ముందు అర్పణను ఇచ్చుటకు కావలసిన బలిని అర్పించుటకు సమూయేలు వచ్చు వరకు వేచియుండవలెనను ఆజ్ఞ కంటె యుద్ధ భీతి భారముగానున్నదని ఊహించెను (1 సమూయేలు 10:8). ఆ ఊహ సౌలు మరియు అతని వారసులకు రాజ్యమును తగులబడిగా చేసెను. 1 సమూయేలు 15నందు అతడు ఏది మంచిదిగా తనకు తోచెనో దానిని చేసెను (9, 15 వచనాలు), మంచి గొఱ్ఱెలు మరియు ఎడ్లకు - మరియు అమాలేకీయుల రాజును సహితము విడిచిపెట్టెను. యిది అతనికి ఆజ్ఞాపించిన దానికి విరుద్ధమైయున్నది. 22 మరియు 23 వచనాలు దేవుడు ప్రజలు అన్ని విషయములయందు తన్ను విధేయత చూపవలనని ఆయన ఆశించుచున్నాడని మరియు అవిధేయతను సహించడని మనకు తెలుపుచున్నవి:

> అందుకు సమూయేలు,
> తాను సెలవిచ్చిన, ఆజ్ఞను ఒకడుగైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను బలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటె ఆజ్ఞలు గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము ... .

సౌలు దేవునిని గూర్చి యింత క్రితమే యెరిగియుండవలెను. ద్వితీయోపదేశకాండము 12:32 స్పష్టముగా తెలియజేయుచున్నది: "నేను మీకాజ్ఞాపించుచున్న ప్రతి మాటను అనుసరించి చేయవలెను. దానిలో నీవు ఏమియు కలుపకూడదు. దానిలోనుండి ఏమియు తీసివేయ కూడదు."

ఈ లేఖన భాగము మరియు పాత నిబంధన యితర లేఖన భాగములు ప్రజలు ఎట్లు జీవించవలెనో చెప్పు అధికారము దేవునికి కలదని నొక్కి చెప్పుచున్నవి. యిర్మీయా 10:23 ఈలాగు చెప్పుచున్నది: "తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వాని వశములో లేదనియు నేనెరుగుదును."

## క్రీస్తు అధికార హక్కును గురించి క్రొత్త నిబంధనలో

క్రొత్త నిబంధనలో, నొక్కి చెప్పబడిన అదే విధానమును, ఒకే ఒక్క ముఖ్యమైన మార్పుతో, మనము చూడగలము (రోమీయులకు 1:4 చూడు). నజరేయుడైన యేసునకు యిప్పుడు "పరలోకమందును భూమి మీదను సర్వాధికారము ఇయ్యబడెను" (మత్తయి 28:18బి). ఆయన ఈ అధికారమును కలిగియుండెను గనుక చివరి పునరుత్థానమునందు "తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును" (1 కొరింథీయులకు 15:24). అంత వరకు "ప్రభువుగా మరియు క్రీస్తుగా" ఆయన వెంబడించబడును (అపొస్తలుల కార్యములు

2:36).

యేసు ప్రభువై యున్నాడు[1] గనుక, ఆయన వెంబడించబడవలెను. మరియు విధేయత చూపబడవలెను. దీనికంటే ఎక్కువగా క్రొత్తనిబంధనలో మరేమియు చెప్పబడలేదు. కేవలము యేసు ద్వారా మాత్రమే మనము రక్షణను కనుగొందుము. "మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను. గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను" (అపొస్తలుల కార్యములు 4:12). యేసునందు విశ్వాసముంచువారు మాత్రమే నిత్య జీవము నొందుదురు (యోహాను 3:16).[2] ఆయన "మార్గమును, సత్యమును, జీవమును, ఆయన ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" (యోహాను 14:6). ఆయన మాటలు అంత్యదినమునందు మానవాళికి తీర్పు తీర్చును (యోహాను 12:48బి). ప్రభువుగా ఆయన యొక్క స్థానము, ఆయనయందు విశ్వాసముందని చెప్పుకొంటు ఆయనకు విధేయత చూపనివారికి ఈలాగు చెప్పు అధికారమును యిచ్చెను: "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయు వారాలారా, నా యొద్దనుండి పోండి" (మత్తయి 7:23).

యేసు ప్రభువగుటను గురించి అంతిమ తీర్పువరకు మరియు నిత్యత్వము వరకు దాచియుంచబడలేదు. యిది ప్రభువుగా ఆయన యొక్క పరిపాలనయైయున్నది, "యిది ... సమస్తము పైన ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము సమస్తమును పూర్తిగా నింపుతున్నవాని సంపూర్ణతయై యున్నదిగా చేసెను" (ఎఫెసీయులకు 1:22బి, 23). ప్రభువుగా, ఆయన "తనకు విధేయులైన వారికందరిని నిత్య రక్షణకు కారకుడాయెను" (హెబ్రీయులకు 5:10; ESV). (హెబ్రీయులకు 1:2; అదేవిధముగా యోహాను 1:1-5; కొలస్సయులకు 1:15, 16 కూడ చూడు). దేవుడు యేసుద్వార "ప్రపంచములను నిర్మించెను" అని క్రొత్త నిబంధన రచయితలు దేవదూషణ చేయుచున్నామనే దోషరోపణ లేకుండు ధైర్యముతో ప్రకటించుటకు యేసు యొక్క అధికారత్వం బలపరచెను. పౌలు ఈ క్రింది విధముగా ప్రకటించుటకు సరిపడు ధైర్యమును అది కలుగజేసెను,

> పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్నవారిలోగాని, భూమిక్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రి యైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతినామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీయులకు 2:9బి-11).[3]

ఎవరైతే తన్ను వెంబడించగోరుదురో వారు తన ఆజ్ఞకు విధేయత చూపవలెనని యేసు చెప్పెను (యోహాను 14:15; 15:14). ఆయన తట్టు తిరుగువారందరు యేసు నామమునందు అట్లే చేయవలెనని చెప్పబడిరి మరియు అప్పుడు ఎవరినైతే వారు కలుసుకొందురో వారికి కూడ యేసు నామమునందు దేవునివైపు తిరుగవలెనని చెప్పుదురు, "ఆజ్ఞాపించిన వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించాడు" (మత్తయి 28:20ఎ).

## ముగింపు

మొదటినుండి, పురుషులు మరియు స్త్రీలు దేవుని యొక్క అధికారమునకు లోబడి యుండటతో యిబ్బందులు పడిరి. ఇప్పుడు క్రీస్తు అనబడిన యేసుకు అధికారము యియ్యబడెను. దేవునియొక్క స్వభావ లక్షణము మరియు వాక్యము స్థిరముగా నిలిచియున్నవి: ఎందు చేతననగా ఆయన ఉనికిలో ఉన్నవాటన్నిటిని సృష్టించెను, యేసు పునరుత్థానమునందు, నూతన సృష్టిని చేసెను, సమస్త అధికారము దేవునికి చెందును. మనము ఆయన అధికారమును నిరోధించునంతటి జ్ఞానులము కాదు, గాని ఎట్లు దానికి చెందియుండవలెనో నేర్చుకొనునంతటి జ్ఞానవంతులము.

---

సూచనలు

[1]క్రొత్త నిబంధనలో యేసును గూర్చి తెలియజేయుటకు వాడబడిన యిష్టమైన పదము "ప్రభువు" *(kurios)* "రక్షకుడు" కాదు, ఈ పదము కేవలము 24 సార్లు మాత్రమే క్రొత్తనిబంధనలో కనిపించును అనగా దీని అర్థము ఆయన రక్షించడు అని అర్థము కాదు; "రక్షించు" (*sozo*) అను పదము క్రొత్తనిబంధనలో సుమారు ఒక వందసార్లు ఉపయోగించబడును, అనేక సందర్భములలో ఈ పదము మానవాళి కొరకు యేసు చేసిన పనిని తెలియజేయుచున్నది. అయితే, ఏది ఆయనకు రక్షించు హక్కును మరియు సామర్థ్యమును యిచ్చెను? సత్యము యేమై యున్నదనగా ఆయన ప్రభువైయున్నాడు. లోకములో, అధికారమును వ్యతిరేకించుటకు ప్రయత్నించు ప్రజలున్న చోట, ఆయన కేవలము కాపాడువాడు మాత్రమే కాదు ("రక్షకుడు" అను పదమును మంచి పర్యాయ పదము) మరియు స్నేహితుడు మాత్రమే కాదు, గాని వాస్తవమునకు ఆయన ప్రభువై యున్నాడు. [2]యోహాను 3:16నందు "నశింతురు," అపొలొటియ అనే క్రియా వాచకమును "shall" అను పదముతో NASB మరియు NIV తర్జుమా చేసిరి. అలా చేయడమువలన ఈ వాక్యము చెప్పవలసినదానికంటే ఎక్కువగా చెప్పుచున్నది. గ్రీకు పదము సరిగా తర్జుమా చేయుటకు "నశింతురు" అనే పదముతో should అను పదమును KJV, ASV, ESV మరియు RSV. (NRSV, "may.") ఉపయోగించినట్టు తర్చుమా చేయుట సరిగానుండును. యిలాంటి పదప్రయోగము రక్షణలోని మన నిరీక్షణను కుంటుపరచక రక్షింపబడుట యేసునందలి విశ్వాసముపై అనిశ్చతయగును. [3]యేసును ప్రభువుగా ఘనపరచుట కొరకైన లక్షణములతో యిది ఉన్నతమైన పదమైయున్నది. ఆయనను వివరించుటకు ఉపయోగించబడిన భాష యెషయా 45:23నుండి పేర్కొనబడెను. దేవుని మహిమను కీర్తించు పాతనిబంధన లేఖన భాగము. యెవె మాత్రమే నిజమైన దేవుడు అను బలమైన విశ్వాసము కలగియున్న యూదా మతమునందు పెరిగిన, పౌలువంటి వానికొరకు, లోకము చూచుచున్న మరొక వ్యక్తికి అట్టి భాషను వర్తింపజేయుట (ఈ విషయంలో సత్యము పౌలు "యేసు" అను పేరు ఉపయోగించినది ప్రాముఖ్యమైనదై యున్నది). యేసు కేవలము మానవుడు మాత్రమే కాదు అని పౌలు గట్టిగా అంగీకరించినట్లయితే మాత్రమే వివరించబడును. తదుపరిచర్య John Warwick Montgomery, *History and Christianity: A Vigorous, Convincing Presentation of the Evidence for a Historical Jesus* (Minneapolis: Bethany House Publishers, 1965), 50-52నందు యియ్యబడెను.